నాహృదయ పద్మమందు నీదివ్యసుందర ప్రతిమను గాంచుచున్నాను. పాషాణ హృదయుండగు మరుడు వేయుబాణములచే హృదయము చీకుపడియున్నది. తాముదయచేసి యెడనెడ నణచిపెట్టినగాని నాప్రాణము లుండవు.

సైదా.

సుదర్శనుడు సైదాను వివాహమాడుటకు సైదాతండ్రిగూడా అంగీకరించినాడు. నిష్కళంకమైన ప్రేమ జాతిని లక్ష్యపెట్టదు. సమాజమును మన్నింపదు. బాధలకు భయమొందదు. జాతి మతవైషమ్యము యీ ప్రేమను నశింప జేయలేదు.

ఒకశుభవారమునాడు వివాహం జరిగింది. నేను మహమ్మదీయ కన్యను వివాహమాడినను నేనిదివరకు ఎట్టింటినో అట్లే యుండగలనుగాని కూరకృత్యములకు లోబడను. నాపెంపుడుతల్లి తండ్రులను దైవ సమానముగా చూచెదను. వారుకూడా నాయందు అట్లే యుండగలందులకు కోరుచున్నాను. నేనిట్లు జేసితినని నన్ను మీరు నిందించవద్దు. నాకు ఆమెయందు నిష్కళంకమైన ప్రేమ యుండుటవలన ఆమెను పెండ్లాడితిని. ఆమెను పెండ్లాడినంతమాత్రమున నాహృదయములో భక్తి, సుకుమారత, ఎక్కడికి బోవును? తనయందు నిష్కళంకమైన ప్రేమ యున్నవారినే పెండ్లాడవలెను. లేనియెడల గల్గు నష్టములు మనము కన్నులారా గాంచుచున్నాముగదా? అని సుదర్శనం సభచేసి చెప్పెను. ప్రసాదరావుగారు, అతనియొక్క నిష్కళంక ప్రేమనుజూచి సంతోషమొందెను.

జనస్వామి కోదండరామశాస్త్రి.

# రామేశం పెళ్లిప్రయత్నం.

రామేశానికిప్పుడు సుమారు యిరవై ఏళ్లుంటాయి. ఛాందసులైన బ్రాహ్మణ కుటుంబంలో పుట్టినా తండ్రిబుద్ధులు కాస్తయినా అంటలేదు. చిన్నప్పుడు అల్లరి చిల్లరిగా తిరిగి III Form (Honours) చదివి డిగ్రీ పొందకుండా ఇవతల పడ్డాడు అన్న గణేశం, పాపం తండ్రిపోయినప్పట్నించి ఆదరించి, సోదరప్రేమకలవాడుగనుక దగ్గరికిదీసి పోస్టుఆఫీసులో తనకి సహాయంగా ఉంచుకున్నాడు. గణేశం Village Post Master అయితే రంగంపుత్తరాలు, మణియార్డర్ల బాపతు మామూళ్లు నెలకి 20, 30 రూ॥లు కళ్ళచూసే వాడు. అన్నదగ్గరనుండి Work బాగా నేర్చుకుంటున్నాడు రామేశం.

ఓసారి ఓ అవాంతరం వచ్చి పట్నం వెళ్ళవలసొచ్చింది గణేశం. సర్వం రామేశానికి అప్పజెప్పి కమీషను బాపతు డబ్బులు ఓపెట్టెలో వేసి జాగ్రత్తపెట్టమని మరి మరీ చెప్పి ప్రయాణం అయ్యేడు. సరే మనరొట్టె నేతిలోపడిందని ఎగిరి గంతేశేడు రామేశం. అతి Strict గా Collect చెయ్యడంవల్లనైతేనే, ఆరోజుల్లో ఉత్తరాలు, మణియార్డర్లు ఎక్కువైతేనే అన్న పట్నంనుంచి రావడం ఆలశ్యంవల్లనైతేనే, 200 బత్తీచేసేడు.

ఈడబ్బుదృష్ట్యా జారిపోదామా అని వేశాడు ప్లాను. కాని అన్న అంటే సింహస్వప్నం. భయం వేసింది. ఒక వింతవ్యూహం తోచింది. అన్నవొచ్చే లోపున పెళ్ళిచేసుకుని అత్తవారింటికి దాటేదా

మనుకున్నాడు. పెళ్లిలా అవడం. చదువా, సంధ్యా; భూమి బుట్రా అంగుళమైన లేదు. సరే అని 'హిందూ' పేపరుకు 'Matrimonial' లో వెయ్యమని ఈరీతిగా పంపేడు. ఇంగ్లీషేమిటి ధుమూగా Improve చేసేడు.

Matrimonial.

Wanted a young beautiful girl of a very rich family to marry a young man, well settled in life. Widow no objection. No distinction of caste or creed. Preference to those educated with musical talents. Apply with a card size Photo.

M. 127. C/o Hindu.

ఇలా వేసిన వారానికల్లా వచ్చిపడ్డాయి బండెడు ఫొటోలతో వుత్తరాలు. వాటిలో బ్రాహ్మణకులానికి చెందినవి 50 (బ్రహ్మసమాజికులు,ఆర్య సమాజకులు, రిఫార్మరులతో సహా) తక్కినవన్నీ బుట్టదాఖలుచేసి యివి ఒక్కొక్కటీ పరీక్షించేడు. అందులోకి నచ్చేయి. ఒకటి గుంటూరు పిల్ల చాలాఅందంగా వుంది కాని బీదకుటుంబం. Reject చేసాడు. రెండోది బందరు. గొప్పకుటుంబమే. పిల్ల రూపసి. చదువు బొత్తిగా లేకపోలేదు. కాని పాటపాడ్డం, వీణఇత్యాదులు వాయించడం రాదు. లాభంలేదు తోసిరాజన్నమాటే. మిగిలింది సర్వవిధాలనచ్చింది. ఫొటో చేతబుచ్చుకున్నాడు. చూసినకొద్దీ చూడాలనే వుంది. ఆఅందమైన ముఖం, లోలకులు, చెక్కిళ్ళు, అవీ చూసి అరగంటయేక "ఇదేమిట్రా బొమ్మ చూస్తూంటే ఇంతకాలం వృధా అయిపోయిందని" విచారిస్తూ అసలుపిల్ల ఎంత బాగుంటుందో అని ఊహారెక్కల్ని విదళించేడు. పేరు సరోజిని. కింద చిన్న Note print లోనేవుందియిలా.

Age 15 Fair complexion Plays on Veena, Harmoniam, Violin. Vocal specialist and recently Gramphonist. Only daughter of a father with two lakhs property ?

చదివేడు రామేశం మళ్లీ మళ్లీ. రాజమండ్రి సంబంధం. కొంచెం అనుమానం కలిగింది. ఇంత ఆస్తి ఉన్న పిల్లకే మొగుడు దొరక్కపోయాడా అని. ఫొటోవెనకని చిన్న అక్షరాలలో Virgin Widow అని ఉంది. చదివి కొంచెం తటపటాయించేడు. డౌంట్, నెవర్ మైండ్, I allow it I agree అని వెంటనే ఓఉత్తరం కొట్టేడు. ఆ అడ్రెసుకు తన ఫొటో కవరులో పంపుతూ. జవాబొచ్చేదాకా ఫొటో దగ్గరపెట్టుకుని 'ఈ అందాలదొంతి, మేలుబంతి నాఅర్ధాంగి అవుతుందా, అని పరి పరి విధాల ఆలోచిస్తున్నాడు.

పోస్టుమాను రెండురోజులైంది ఓవుత్తరం యిచ్చేడు. అందులో 'అబ్బాయి, పిల్లకి నీవు నచ్చేవు. నీవుకోరినట్లు మామీడ, భూమివగైరా యావదాస్తి నీపేరవ్రాసి మరీ పెళ్ళిచేస్తాను. వచ్చేనెల ఆరవతారీఖున బయలుదేరి రావలసినది. పెళ్ళికిముందు ముఖాముఖీ మీరిద్దరు కలుసుకుని Settle చేసుకోడం మంచిది. నీవన్నట్లు మీఅన్నగారికి తెలియకుండా మావూరిలో జేయుటకేమి అభ్యంతరం లేదు.'

చిదంబరం.

అన్న తిరిగివచ్చేడు పట్నంనుంచి. యిల్లుతలుపు తాళంవేసుంది. పొరుగింటి బసవయ్య 'మీ తమ్ముడుగారు రెండురోజులబట్టీ రావటంలేదు. ఎక్కడో మాయమైపోయేరు. ఆమధ్య ఆయనకి తెగ ఉత్తరాలు, ఫొటోలు వచ్చేవండి' అని

ఏకరూ పెట్టేడు. ఏదో కొంప మునిగిం దనుకున్నాడు. Duplicate తో తాళం తీసేడు. యింట్లో పెట్టీలేదు రూపాయిలులేవు నిర్ఘాంతపోయేడు.

రామేశం, పాతవుత్తరాల కట్ట తిరగదీశేడు. అందులో Corespondence కొంత దొరికింది. కాని సెటల్ అయిన సంబంధం, ఏదో కైలీలే. వెధవ, చెడిపోయేడు, ఇంకేవుంది అనుకున్నాడు. వాడిస్నేహితుడు, Classmate మోహనరావునడిగేడు తమ్ముడు సంగతి. 'మీవాడు నేపెద్దరిఫార్మరై పోతునా చూడు Widow marriage చేసుకుని చక్కావస్తానన్నాడ'ని చెప్పేడు.

రామేశం మెయిలుదిగేడు. జట్కాచేసుకొని యిన్నీసుపేటలోంచి వెడుతున్నాడు. చిదంబరంగారిల్లు రాజమండ్రిలో ఎవరెరగరుకనుక. ఓ మేడ దగ్గరాపించి జట్కా ఓముసిలాయన కనిపిస్తే 'అయ్యా చిదంబరం'గారిల్లెక్కడ'న్నాడు.

'నాయనా రామేశంవి నువ్వేనా? అని' లోపలికితీసికెళ్లేడు. నాయనా నేనే చిదంబరాన్నంటూ.

భోజనానికి కూర్చున్నారు చిదంబరం, రామేశం ఓబంక్తిని. ఎదురుగా ఓపదిహేనేళ్ళపిల పెళ్ళికూతురు. బుర్రవంచుకుని రామేశం భోంచేస్తున్నాడు. కాస పెళ్ళికూతుర్ని చూడలేదు సిగ్గు. పరీక్షించడం ఎలా, ఏదో పక్క పక్క చూడ్డమే గాని. ఎవరో చిదంబరంగారికోసం వచ్చేరంటే ఆయన త్వరగా భోంచేసి లోపలికెళ్లేడు. రామేశం భోజనంఆలస్యం అవడంచేత కొంచెం ఇపుడవకాశం అప్పుడప్పుడు చిక్కు, తూఉండేది. వడ్డించేవారు లోపలికెళ్లేటప్పుడు.

తనకిచేరినఫొటోకి చూసిపిల్లకీ చాలావ్యత్యాసం కనిపించింది. ఒళ్ళంతా పాలిపోయింది. శరీరంమీద ఏవేవో మచ్చలు కనపడ్డాయి. భోజనం అయింది. 'నాయనా పెళ్ళికూతురు నీకు నచ్చిందికాదా' అన్నాడు చిదంబరం. రామేశం అనుమానం స్థిరపడి మన కెదురుకుండా కూర్చున్నదేనా పెళ్ళికూతు'రన్నాడు. అవునన్నాడు చిదంబరం.

'మీరుపంపిన ఫొటోకి పిల్లకి వ్యత్యాసం కనిపిస్తోంది'

'ఈమధ్య కొంచెం జ్వరంవచ్చి కొంచెం చిక్కింది'

'మచ్చల్నిచూస్తే ఏదో disease ఉన్నట్టు తోస్తోంది' అయినా మందిప్పించు కోవచ్చును తండి పెళ్ళయేకొస్తేమాత్రం ఏంచేస్తాం' అని సర్దుకుని పెళ్ళికొప్పుకున్నాడు రామేశం.

వంటింటో పొంచుకువింది disease అన్నమాట సరోజిని. తండ్రి యింతలో లోపలికొచ్చి 'పిల్లా పెళ్ళి స్థిరంఅయినట్టేనా? ఏమైనా నీకు Objection ఉందా.

'నాకాతడు వద్దు'

'ఏం'

'పెళ్ళాడకముందే నాకు disease ఉందంటున్నాడు'

'disease అంటే అతను మామూలురోగం అనేవుద్దేశంలో మాట్లాడేడమ్మా.

'నాకు తెలియకపోలేదు. యితన్ని నేపెళ్ళి చేసుకోను వృత్తి Suspicious nature. I reject this match father, excuse me, అని లోపలికి పోయింది.

చిదంబరం కూలపడ్డాడు. తండ్రికూతురు సంభాషణ విన్న రామేశం సరే disease దానికి disappointment మనకి అని చెప్పకుండా రైలు తోవపట్టేడు, ఆడాళ్ళ కిచదువూ Independence వుంటే ఇలాగే ఏడుస్తుంది' అంటూ.

పి. అప్పలనరసింహం